# ఆత్మ సందేశం



రమణాశ

"ఇప్పటికే మూడోసారి అప్పుకెళ్లడం..."

అప్పుతెచ్చిన బియ్యంలో బెడ్డలూ, మెరకలూ ఏరుతూ గొణిగింది రాఘవమ్మ.

పడకకుర్చీలో మేనువాల్చిన ఆంజనేయులులో ఆత్మారాం ఉస్సూరుమంటూ పైకి లేచాడు.

'ఈ కాస్సేపు ఊరుకోకూడదూ? వినుక్కో వాతే ఉసూరుమని...' అనుకొన్నాడు. (మొక్కుకున్న గడం నివురుకొన్నాడు బావురుమంటూన్న ఆత్మారాముణ్ణి అనునయిస్తూ.

'ఏమిటండీ! పొద్దున్నించీ అదోలా వున్నారు? ఏం కొంప మునిగి లేదుగదా!'

బియ్యం ఏరగడం ఆపి రాఘవమ్మ రెట్టించింది.

'అబ్బే! గుండెలు చెరగడం పూర్తయింది...' అనుకొని, తేలిక ఘ చేసిమాశాడు. భార్యవెంపు... పిచ్చినవ్వు పెదవుల్ని ముదులాడుతోంది.

'ఏమీ మాటాడరు! ... ంగా తయారవుతోంది. ఆ ... దలా తయారై మరీ భీభత్సంగా బూచిలా ... తున్నారు. ఏమిటో వాలకం... పోయిన సారిలాగా పోయిరి... మధ్య ఈ గుంజాటన ఎందుకు?'

ఆత్మారాంకి ఆలోచన పాలుపోక, ఆంజనేయులు గుండె గూడులో వర్షంలో తడిసి పక్షిలా రెక్కలు తపతప కొట్టుకున్నాడు.

'...ంకెంత సేపు ఎగిరిపోదువుగాని... ఉండు... ఈ సంసారం ఇంకెలాగూ చేయలేను.'

ఆంజనేయులు చప్పిదవడలు లోతుకు పీక్కుపోయాయి. ఉద్యోగం ఊడిపోయింది ఎలా ఊడిపోయిందో అది అనవసరం. మసుగుతో ... కళ్ళు కళకళి కాగుతున్నాయి మెం...! ఎందుకు బతకడం?

ఇన్నాళ్ళు అప్పు తెచ్చి అక్కడా యిక్కడా, సంసారంలో సారం మథ్య పెట్టి కాలం వెళ్లదీస్తోంది ఇల్లాలు.

'ఆ యువకేం తెలీదు ఒట్టి అమాయకులు. ఏదో కక్కుర్తిపడి లంచం పుచ్చుకొన్నారే అనుకోండి! ఆ పైవాళ్ళకి ఋజుం దక్కరే! ఆ పి. బి. డి. ఆఫీసరయితే మాత్రం ఎన్ని లంచాలు కొట్టెయ్యడంలేదు కళ్ళు మూసుకుని... ఏం పోచ్చిపడిందో రోషం... తిగమింగేసినవాడు బాగానే వున్నాట్ట... వాసనచూసినవాడికే వచ్చిపడిందట రోగం ...ంకర్మకాకపోతే, ఈ కలికాలంలో నీ శావాలా మా బతుక్కు... ఇంతికి ప్రారబ్ధం ...కాకపోతే...'

'ఏమిటీ దిక్కుమాలిన సోది? వినలేక చస్తున్నా. ఆపమని చెప్పు' అని గొణుక్కున్నాడు ఆత్మారాముడు ఆంజనేయుల్ని అపాదమ సకంబావురుమని కౌగిలించుకొని...

'పాపం! ఆయిల్లాలు గోడు విని మరీ చచ్చిపోదువుగాని... కాస్సేపు అంతిమ సందేశం విను'

అనుకొని మాసిన మాసికల చొక్కా పక్కకి నెట్టి వక్షస్థలం నిమురుకొన్నాడు.

'ఆయన్ని వెత్తిమాలోకంచేసి ఆఫీసువాళ్ళు ఆడించి, తరిమి తరిమి కొట్టారు. నా ఉసురు పోసుకుని వాళ్ళు పెళ్లాం పిల్లల్తో అనుభ

విస్తున్నారు.'

రాఘవమ్మ ఇ

ఇలుకట పోరింది.

వాళ్ళకే అన్ని

యుడిచారు.

'ఏమండీ! అప

అమ్మ పారెయ్యక

...సుకు పోతా

...ంది ఆంజనే

'...లాంటి వే

వాదిలెయ్! ఇలా

ఆత్మారాముడు

నేయులు విక్క

నిసారికి పెట్టింది.

గాదు. ఆ మంచం

కలలు కన్నాం? ఎ

మీద దుప్పటిలో

కోరికలు పర

అలాంటి మంచం

నేయులు నిట్టూర

'మీరమ్మకపో

చేసే తెగనమ్మ

మీరు వూనుకొం

ఉండేదిలేదు.'

'ఏమైతే అసే

పటన? ఎలాగూ అ

కొన్నపుడు?'...

'అత్మహ

'అ కా

ఎన్నాళ్ళు? ఒక్క

ఏది సేగా? పిడికె

తిండి...ఒక్క పా

'ఈసారికి అగు

'ఒక్క తుణం

కొట్టె మరీ పా

యింట్లోనో తే

క్కుంటా'

ఆంజనేయులు

పగలు ఒక సెని(ద

'ఏదో బతిక్క

చేసుకొని, ఆఫీ

గించేశాడుగాని

కలూ, ఏదో గ

వారు పోసినవాడే

రాఘవమ్మ కళ్లు

తోన్న ఎసరులో

'అదిగో వేవా

వింటున్నావా?


నీ పురుషత్వం

ఆత్మారాము

లొంచి తొంగి

వెక్కుతున్నాయి

విరిగి పడిపోయేల



...గుపొరుగువాళ్ళ చెవులో
అయ్యో! పాపం! పేద
...' అని కన్నీళ్ళ

...త పందిరిమంచం కొన్నా
...వదూ? మరో పదిరోజులు
. అని ప్రశ్నార్థకంగా
...బలువెంపు!
...పెట్టలేమాకు...అన్నీ
...న్ని సార్లు దద్దిబతికడం
...క్రోశించాడు. అంజ
...చ్చి, 'అయ్యో! అది
...దమ్మెయ్యడమేం? వాళ్ల
...ద పడుకొని ఎన్ని ఎన్ని
...వేల సుఖాలు మంచం
...మారిపోయాయి? ఎన్ని
... ఇగిరిపోయాయి?
...మ్మెయ్యడమేం?" అంజ
...డు.
ఊరు ఊరుకోంటుందా?
...హారేసాను. ఇంత కాలం
...కెమోనని ఆగాను. ఇక

... ఇంకెందుకీ దొంగ
...హత్య చేసుకోదలుచు
...రాముడు.
...జనేయులు.
. ఎముకలగూళ్ళ
గమన్నా అనుభవించి
సుఖం...పీకలు మునిగే
...నా చదిచూస్తేగా!'
..ఇంకొన్నాళ్లు...'
...గేది లేదు. తల బదిలు
...శా. ఎ జమీందారు
...ల చొక్కా తొడు

...అవులించాడు రాత్రి
...ని అవులింతలు...
...లేం? వాడిబుద బయల
ఉద్యోగం సంచి తోల
...తమంది పిల్లలూ, పిచ్చి
... కొచుకు తాగకపోం?
...మా పోస్తాడు.'
...కుంది. సలసల మరుగు
...వ్యం కడిగిపోసింది.
...నికి అంతంలేదా?
...రు మొకు పడుతోందో

అంజనేయులు కళ్ళ
...శాడు. నిప్పులు బరు
మడత కుర్చీ ఫెళ ఫెళ
ఫుంది. ఆత్మారాముడి

అంతరాళంలో ఆక్రందించే తొందర అరి కట్టాలి!

'నీవు చావాలనుకొంటున్నావు! ఈ బయటికి నడు...' ఆత్మారాముడు అరిచాడు.

'పెళ్ళాం... పిల్లలు... సంసారం ఇవన్నీ విడిచి నేమరాలేను. నన్నువిడు. ఉన్నన్నాళ్లు ఇన్ని గంజి నీళ్లు పోస్తా...'

అంజనేయులు కళ్లు తడిచేసుకుని, చేత్తో తుడిచేసుకున్నాడు. బడుగు జీవితాల ఉద్ధరణకి ప్రభుత్వం ఆశ్రద్ధను గురించి ఆలోచిస్తున్నాడు. తనలాంటి వాళ్ళెన్ని లక్షలు?!

'ఇలాంటి లంచగొండులవల్లనే ప్రభుత్వ యంత్రాంగం దెబ్బతింటోంది... చేతగాకపోతే, నోరుమూసుకూరుకోవాలి! మావంటి వాళ్ళకెంత దెబ్బ!' అని ఆరోజు ఆఫీసరు ఒంటికాలిమీద లేచాడు కస్సుమని.

'బీదవాడు పాపం!' అన్నారు అందరూ. ఆ సానుభూతితో బతకగలనని, ధైర్యంతో ఇంటికి తిరిగివచ్చేశాడు అంతే!

ఇంటో ఉంటూన్న చెంబూ, మంతా పురాతన కాలంనాటి వగువులూ అన్నీ బూజు దులిపాడు. పనికిరానివి తనకి పనికి వచ్చేవి...అన్నీ బయటబడి, అంజనేయులుకి ఇన్నాళ్ళూ సంరక్షించి నందుకు కృతజ్ఞత చెప్పకొని నిష్క్రమించాయి ఒకటొకటిగా. ఇక మిగిలింది పందిరి మంచం...

కళ్లలో నీళ్ళు తిరుగుతున్నాయి. ఆత్మారాముడు అలసటొచ్చి, జీవంచచ్చి పడున్నాడు.

'అదమ్మేస్తే పిల్లలంతా నేలమీద పడుకోవాలి పాపం!' అన్నాడు సానుభూతిగా పైకి!

'ఏడిసినట్టే వుంది! ఇలా ఆలోచిస్తూ కూచోండి! పస్తులు పడుకొందురు గాని... మీ సంగతేం అంతుపట్టటంలేదు. ఎన్నాళ్లని ఇరుగుపొరుగుల మీదపడి తింటాం? మీరు మరో ఉద్యోగానికి ప్రయత్నించినా పనిజరగనపుడు ఏది దారి! ఎప్పుడో ఏదో వస్తుందని కూచుంటే, అడుక్కు తిన్నట్టే!'

'ఆఁ బాగా జ్ఞాపకం వచ్చింది. ఇప్పు డడుక్కు తిన్న వాళ్ళంతా బతికిచెడినవాళ్ళే'

'ఆఁ అంతవరకూ వచ్చింది! ఇంతబతుకూ బతికి ఇంటివెనకాల చచ్చినట్లు అదొకటి తక్కువైంది మనకి!'

అంజనేయులు నోరు కట్టుపడిపోయింది. ఆత్మారాముడు అలసటగా గుండెగూడులో ముక్కలు కప్పుకుని నిద్రపోతున్నాడు. మధ్యాహ్నం కూడా వెళ్ళిపోతోంది. ఇక సాయంత్రం కొడాని కెంతసేపు?

పొద్దుణించీ, ఆత్మ ఆత్మలా లేదు తెగ హోరు. ఎందుకో మారిపోయింది!? ఈ గూడు వదిలి పరిగెడతానంటుంది! హోరున తుపానులా రేగుతుంది. వేధిస్తుంది. వ్యధ పడుతుంది. భార్యకిదేం పట్టటంలేదు. తమాయించుకోలేక వాగుతోంది.

'లెండి భోజనానికి'

**'చివరి మెతుకులు' అనుకొని చూసు**



ఆందోళన
—చిత్రం: వి. అచ్యుతరా

న్నాడు భోజనాన్ని మరింత. ఒక్క మెతుకూ గొంతు దిగడంలేదు. బలవంతంగా నాలుగు ముద్దలు!...

'మరీ తిండి తినడం మానేశారు ఈమధ్య! ఏ జబ్బా రోగమా ఏవిటో!' అని ఇల్లాలు గొణిగింది.


'ఇక ఈరోజుతో అన్ని రోగాలు వదులుతాయి' ఆత్మా... అడుగు విరుచుకొంటూ లేచాడు. అంజ...లు పడక కుర్చీమీద కూర్చున్నాడో... ఫెళ ఫెళ విరిగిపడి నేలతల్లిని కవుగలించుకొంది. పక పక నవ్వాడు ఫెళ ఫెళ వినగుతోంటే...

'అదేమిటండీ! నిక్షేపంలాంటి కుర్చీనిరగ్గొట్టి పక పక నవ్వుతారు. పిచ్చా ఏమన్నానా? మీ వేషం ఏమిటో నా కర్థం **కావటం లేదు.'**

...ఘవమ్మ గొంతు పూడుకుపోయింది.

'ఇప్పటించే, నువ్వు బతకడం మొదలెడతావు. నువ్వుపోగానే, పిల్లాజెల్లని మీ అత్తవారు తీసుకుపోతారు. వాళ్ళే పోషిస్తారు. నాకే చింతా లేదు. ఉండబుద్ధేదు. ఆవిరిల చీకటి పడుతోంది...... ఆత్మారాముడు ఆదేశించాడు.

'చివరి సారి పిల్లల మొహం చూసి వస్తా. ఇల్లాలితో ఒక్కసారి, **మంతనమాడి వచ్చేస్తా!**




# ఆత్మసందేశం

ఆంజనేయులు అంజలిఘటించాడు.

'పిల్లలేరీ!'

'ఇంకా బడినించిరాలే! ఏం వాళ్లెందు క్కావలసి వచ్చారు! పుణ్యమా? పురు షామా?'

'ఏమీ లేదు'. కన్నీళ్లు తుడుచుకొన్నాడు. 'చూడు రాఘవా' ఇప్పట్నుంచె నువ్వు సుఖపడతావు? ఏవీ నీ చేతులు?... పాపం వడిలిపోయిన నీ చెక్కిళ్లు! నీ కళ్లలో జాలీడ చూచుకో నివ్వవూ?... పందిరి మంచంమీద ఒక్క సారి...'

'అయ్యో! అయ్యో! ఏమిటండీ కర్మ! మీకు మతిపోయింది, ఉద్యోగంపోయి. నాకు భయం వేస్తోంది.'

తిన్నర్థం చేసుకోలేదు తిన రాఘవ... కొన్ని ఘడియలవరకే తనకీ ప్రపంచంతో సంబంధం...అని తెలుసుకోలేనిమూర్ఖురాలు. అదే వేళకి, 'పిన్నిగారూ! పిన్నిగారు' అంటూ పక్కింటి వాళ్లమ్మాయి వచ్చింది. మంచి శకునం. చక్కగా జడ వేసుకొని జడగంటలు పెట్టుకొంది. ఒక పక్క తెంప పిన్ను... తిలలో చేమంతి పూలదండ ... కాటుక కళ్ళతో కలివిడిగా పలకరిస్తోంది. ఏదో ఆ వయసులో ఎవరికో అందవలసిన అందం తొణుకులాడుతోంది.

ఇలాంటి శుభముహూర్తపు లంతరాత్మ పెట్టుకొన్న ఘడియలు. కన్నె పిల శకునం... ఆంజనేయులు అవురు అవురుమని చూపులతో మింగేసేలా చూశాడు.

ఆ చూపుల ఆకలికి తట్టుకోలేక, 'పిన్నిగారూ! పిన్నిగారూ!' అంటూ అమ్మాయి రాఘవమ్మ వళ్లో దూరింది.

'ఆంజనేయులు బాబాయి కళ్ళలో ఏదో భయంగావుంది' అని గొణిగింది.


ఆంజనేయులు ప్రసన్నంగా మారిపోయి, 'అమ్మడూ! ఇలారా తల్లీ! నిన్ను చూస్తే ఏదో ఆశగావుంది.' అని ఆప్యాయంగా పిలిచాడు.

'వెళ్ళు అమ్మడూ! ఏం అనరు' అంది రాఘవమ్మ.

బెదురు బెదురుగా లేచి, లేచి పిలలా నడిచింది ఆంజనేయులు దగ్గిరికి. ఆప్యాయంగా దగ్గరికి తీసుకొన్నాడు. బుగలు పుణికాడు. తల నిమిరాడు. 'అమ్మడూ! వచ్చి నీ కడుపున పుడతా' అని గొణుక్కున్నాడు లోలోపల...

కళ్ళలో గూడుకట్టుకొన్న మేఘాలు కన్నీళ్ళు వర్షించాలని తొందరిస్తున్నయ్!

వెంటనే లేచాడు. ముందుకు నడిచాడు. రాఘవమ్మ తేలి తేలి చూసింది, గుమ్మం



కుతుబ్ మీనార్ పైనుంచి ఢిల్లీలో ఒకదృశ్యం
—ఫోటో: డి. రామచంద్రరావు.

దాటడం...

...లోకమంతా తన వెంటబడుతున్నట్టుంది. పరిచయస్తులూ, స్నేహితులూ ఎరిగిన మొహాలూ అంతా తన్ని సాధించడానికి వెంటబడుతోన్నట్టుంది! తనకూడా పర్వెత్తుకొచ్చి, తను చేసేది తొంగిచూడాలన్నట్టుంది!

ఇకముందు ఈ బజారు... ఈ లోకం... ఈ తాయిగోడు తను చూడక, తను నడవక వెల వెల బోతాయి. అంతా తన అడుగుల వెనక అణగారిపోతయి. అందరికీ తుది దర్శనం... అందర్నించీ వీడ్కోలు...

వసంతవిలాస్ కాఫీహోటలుకీ, కళ్ళి కొట్టు రాజాకి మరణసందేశం... లైబ్రరీకి పేపరుకి తుది పలకరింపు... అన్నింటినీ, దాటుకొంటూ తనలోనించి ప్రగల్భిస్తోన్న నవ్వు బజారంతా మార్మోగుతోంది. తన వైపే చూస్తోన్నట్టు లోకం నటిస్తోంది. తన మనస్సు ప్రతిబింబిస్తోంది.

పగిలిన అద్దంలాంటి మనస్సు...

ఆత్మారాముడి అంతరంగతరంగోత్సాహం...

పక్కనించి మోటారుకారు దూసుకుపోయింది. సెంటర్లో పోలీసు మెడబట్టి పక్కకు నెట్టాడు.

సంధ్య చల్లగా చేజారిపోతోంది. గుంపులు గుంపులుగా కూడుకొంటోన్న లోకం... తెప తెప వెలుగుతోన్న దీపాలు...

చెవిలో దూసుకుపోతోన్న రహస్యం తన పెదవుల్ని పలకరించనేలేదు.

జనం ఆకాశంమీదికి చూస్తోంది.

'ఏమిటీవింత? చివరిసారి చూసిపోతా! అదేదో చూసి హత్య చేసుకుంటా' అన్నాడు ఆత్మారాముడు.

'ఆంజనేయులూ; చివరిసారి నా కింత మేత పడేస్తావూ?' అని కోరుకొన్నాడు ఆత్మారాముడు.

'ఇక నీకూ నాకూ సంబంధం లేదుపో! ఉండమంటే ఉరకలేస్తున్నావు... నాకేం?'

కడుపునిండా నవ్వుకొన్నాడు ఆంజనేయులు. జనం విరగబడి, తలలు నిక్కించి ఆకాశంలోకి కళ్ళు దూర్చి చూస్తున్నారు.

చావడానికి కేదిదారి? ఎలా విముక్తి? కాలవలో పడితే, పడవవాళ్ళు రక్షిస్తారు. రైలుకింద తలపెడితే...అమ్మో! భయంకరమైన చావు! తల తెగి ఏ పాముల పుట్టమీదో బంతిలా ఎగిరి పడుతుంది.

రకరకాల చావు లూహించుకు చూశాడు. తల పగలగొట్టుకోడానికి, ఏ రాయయితే నేం ఎలాగో, ఓలాగ ఆత్మ తననించి వేరుపడాలని చూసోంది. ఈ ఎముకల పంజరంలోంచి చిలకెగిరిపోతే చాలు...ఏ మహారాజు కడుపులోనో దూరొచ్చు.

గుంపులో కలకలం చెలరేగింది. మెడలు విరగబడి చూస్తున్నాయి.

అదిగో! తోకచుక్కలా...ఎర్రని అగ్ని గోళంలా... మొదటి దాన్నంటి మరో వాటి? మన పుణ్యం పండి. సాధారణంగా నే కనిపిస్తోంది.

ఆంజనేయులు కలవర పడ్డాడు.

"ఏమిటది?" అనడిగాడు.

"స్పుత్నిక్కు. సెకండుకి 8000 మీటర్ల వేగంతో భూమిచుట్టూ ప్రదక్షిణం చేసే ఉపగ్రహం. రష్యావాళ్ళు ప్రపంచ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించారు!"

అని జవాబొచ్చింది. మరి కొంత ముందుకు సాగాడు. అక్కడా జనం విరగబడి చూస్తున్నారు.

దీనితో చంద్ర లోకం కూడా వెళ్ళిపోతారట! ఇంక కొన్ని సంవత్సరాలలో.

"ఇది రెండోదీ గంటన్నరలో భూమంతా గిర గిర తిరిగి వచ్చేస్తుందట"

మానవుడు సాధించలేని మహా తేదీ లేదు. ప్రకృతి ప్రతిక్షణం మానవుని పాదాలముందు ఓటమిని ఒప్పుకొని కూలబడుతోంది.

"రష్యావోడు ఆకాశంలో దీపం వెలిగించి తిప్పుతున్నాడంట...ఇదే విచిత్రం! అందులో ఓ కుక్క కూడా నంట"

పల్లెటెవాడి గొంతు చెవిలో దూసుకుపోయింది.

ఇంత చచ్చేచావులోనూ పక్కుమని నవ్వాడు. ఆచిత్రం అందరికీ అన్నిరకాలుగా కనిపిస్తోంది.

"ఆకాశంలో వికసించిన పచ్చ పసుపు బంతి పువులా..."

'ఎగురుతోన్న ఎర్రని దీపపక్షిలా...'

తనకి మాత్రం ఈలోకంలో ఈగృహంలో సాధించలేనిదే వుంది? అంతా భ్రమ...అంతా నటన ఈ నాటకం పూర్తికాగానే, రంగు కోటాకడిగేసుకున్నట్టే...జీవితం...

ఆత్మారాముడు ఆలోచనలో పడిపోయాడు. చావా? బ్రతుకా?

"ఇక చావనక్కర్లేదు బతికుంటే చంద్రలోకం పోవచ్చునను.'

అన్నాడు ఆత్మారాముడు.

ఆంజనేయులు చుక్కలోకి చూశాడు.

పక్కనున్న పెద్దమనిషి దగ్గర టెలిస్కోపు చూశాడు. తనకళ్ళముందు కుక్క తెంపన దూకి పరుగెడుతోన్నట్టుంది.

"అమ్మయ్య" అనుకుని నిట్టూర్చాడు.

'అబ్బె! కన్నెపిల శకునం మంచిదికాదు. దారిలో నే దగా జరిగింది. చావవలసింది బతికిపోయాను'

అనుకొన్నాడు ఆంజనేయులు. అమ్మను రాఘవమ్మ కళ్ళల్లో బెదురుగా వాలినదృశ్యం కన్నీటి తెరమీద ప్రదర్శించింది.

ఆత్మారాముడు గుండె గూడులో ముడుచుకుపోయాడు ఎవర్నని ఏం లాభం? రాఘవమ్మ జీవితరాజ్యం పాలించడానికి ఆశారజ్జువుతో బంధింపబడి, ఇలు వెదుక్కుంటూ వెనక్కు తిరిగాడు. హృదయమంతో తేలికపడి, ఏదో సాధించాలనే ఆశ ఆపాదమస్తకం విద్యుత్తరంగం లా నరాల్లో ప్రవహిస్తోంది. ★